# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 218 | ఆదివారం 29 –12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in






# రాజనీతిజ్ఞుడికి కన్నీటి నివాళి

## ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

- హాజరైన ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే
- పాడె మోసిన రాహుల్ గాంధీ
- అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్
- నిగమ్ బోధ్ ఘాట్ లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

**తెలంగాణ ముచ్చట్లు:**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో శనివారం నిర్వహించారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ సీఎం ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి

మిగతా 2లో



## మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

- పాల్వంచ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు
- మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయి
- మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది:ఎమ్మెల్యే కూనంనేని



వివరాలు 6లో

## 19 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి పట్టించుకోరా



- ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- సమగ్ర శిక్ష సమ్మెకు సంగిభావం తెలిపిన బోథ్ ఎమ్మెల్యే
- కేటీఆర్ తో చారవాణిలో మాట్లాడింపు
- చాయ్ తాగేంత లోపే జీవో ఇస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ..
- సమ్మె విరాళంగా సొంత డబ్బులు రూ. 50 వేలు అందజేసిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ తెలంగాణ ముచ్చట్లు**

సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్దీకరణ అమలుకై ఆదిలాబాద్ జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట గత 19 రోజులుగా దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం తెలిపారు. జాధవ్ సమ్మె సభ్యుల కోరిక మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి చారవాణిలో సంప్రదించి సమ్మె సబ్యులకు మద్దతు ప్రకటింప చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాశాఖలో పని చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు వారి న్యాయమైన

మిగతా 7లో

## నాన్నకు ప్రేమతో అంటూ అద్భుత పాట

### తండ్రిగా ఎంతో గర్వపడుతోన్నా : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**


తన కుమారుడి టాలెంట్ను చూసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావోద్వేగానికి గురయ్యాడు. జులైలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా హిమాన్షు 'నా సూర్యుడివి.. నా చంద్రుడివి.. నా దేవుడివి నువ్వే, నాన్నా' పాటను స్వయంగా పాడి తండ్రిపై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. ఈ పాటపై కేటీఆర్ స్పందిస్తూ 'ఈ కష్టతరమైన సంవత్సరంలో ఇది నాకు ఉత్తమ బహుమతి. తండ్రిగా ఎంతో గర్వ పడుతున్నాను' అని భావోద్వేగంతో ట్వీట్ చేశారు..

## నేడు కొమురవెల్లిలో మల్లికార్జున స్వామి కళ్యాణం..

- ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ ముచ్చట్లు, సిద్ధిపేట:**

ప్రముఖ పుణ్యక్షేత్రం రేపు మల్లికార్జున స్వామి కళ్యాణం జరుగనుంది. ఈ ఉత్సవం కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాశీ జగత్ గురు శ్రీ మల్లికార్జున విశ్వరాజ్య శివచార్య మహా స్వామి ఆధ్వర్యంలో 108 మంది వీర శైవ పండితులచే స్వామివారి కళ్యాణం జరుగనుంది. ఈ కళ్యాణోత్సోవానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.



## నాగార్జునసాగర్ డ్యాం వద్ద హై అలర్ట్



**తెలంగాణ ముచ్చట్లు, నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్ డ్యాం భద్రత తెలంగాణ స్పెషల్ పోలీస్ చేతుల్లోకి వెళ్ళింది. ఇప్పటి వరకు భద్రత విధులు నిర్వహించిన కేంద్ర పారా మిలిటరీ బలగాలు వెనక్కి వెళ్లడంతో..._ఎస్పీఎఫ్ డ్యాంను తమ ఆధీనంలోకి తీసుకుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు రోజు నాగార్జునసాగర్ డ్యాంపై ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని

మిగతా 2లో

## నిరంతరం కృషికి ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు

### ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాట



- ఏడాది ప్రజాప్రభుత్వ పాలనలోనే సాధించిన అద్భుత విజయం
- సీఎం చొరవ, తన కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు
- నేడు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో

లిఖించే రోజు:మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి లభించింది. హైదరాబాద్ నార్త్ పార్ట్‌కి కేంద్ర ప్రభుత్వం టెండర్స్ కాల్ ఫర్ చేసింది. నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ వే కి కేంద్రం టెండర్స్ పిలిచింది. ఈ క్రమంలో.. తెలంగాణ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏడాదిలోనే సాధించిన అద్భుత విజయం అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చొరవ, తన కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు అని అభిప్రాయపడ్డారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించే రోజు అని తెలిపారు. ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అందుకోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు పిలిచింది. 27.12.2024 నుంచే టెండర్లు అందుబాటులోకి వచ్చాయి. టెండర్ల దాఖలుకు చివరి తేదీ 14.02.2025 (11.30 గంటల). 1402 2025 తేదీన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు తెరవనుంది. ఆర్ఆర్ఆర్ కోసం సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అనేకసార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించామని

మిగతా 2లో

## నితీశ్ వైల్డ్ ఫైర్ ఇన్నింగ్స్



వివరాలు 8లో

- నితీశ్ కుమార్ రెడ్డి సెంచరీ
- మెల్ బోర్న్ టెస్టులో అదరగొట్టిన తెలుగు కుర్రాడు
- 105 పరుగులతో నాటౌట్
- మరోసారి ఫాలోఆన్ తప్పించిన నితీశ్ కుమార్ రెడ్డి



# నాగార్జునసాగర్ డ్యాం వద్ద హై అలర్ట్

**మొదటిపేజీ తరువాయి..**

కేంద్ర బలగాలను రంగాల్లోకి దింపింది.ఫలితంగా గత ఏడాది డిసెంబర్ 3న నాగార్జునసాగర్ డ్యాం ఏపీ, తెలంగాణ రెండువైపులా కేంద్ర బలగాలు మోహరించాయి. నాగార్జునసాగర్ డ్యాంను తమ అధీనంలోకి తీసుకొని భద్రత విధులు నిర్వహించాయి. గత కొద్దిరోజుల క్రితం భద్రత విధుల నుండి కేంద్ర బలగాలను ఉపసంహరించాలని నిర్ణయం తీసుకోవడంతో.. తాజాగా కేంద్ర బలగాలు వెనక్కి వెళ్లిపోయాయి.



# మైలార్ దేవుల పల్లి లో ఘనంగా అయ్యప్ప స్వాముల పూజ

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

నియోజక వర్గ పరిధి లో అయ్యప్ప పడిపూజలు ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో నియోజకవర్గం మైలార్దేవపల్లి పరిధిలోని కాటేదాన్ లో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల పూజ భాగంగా నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కనులు పండుగ గా అయ్యప్ప స్వామి పూజను జరిపించి జరిపిస్తున్నందుకు తనను కూడా పూజలో భాగం చేసినందుకు సేవా సమితి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి గురుస్వామి వెంకటేష్ గురు స్వామి రమేష్ గురుస్వామి కొండల్ గురు స్వామి రవికుమార్ గురుస్వామి మరియు సేవా సమితి సన్నిధానం స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పీజేఆర్ సేవలు మరువలేనివి




- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళి

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

గ్రేటర్ రాజకీయాల్లో కార్మిక నాయకుడుగా ఎనలేని సేవలు అందించి పేదల పెన్నిధిగా కార్మికులకు అండగా పక్కా హైదరాబాదీగా మాజీ మంత్రి, కాంగ్రెస్ వాది పి. జనార్ధన్ రెడ్డి సేవలు మరువలేనివని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివర్ణించారు. పి జనార్ధన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రమటానికి కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్మికనాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టి ఖైరతాబాద్ నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని పలు శాఖలకు మంత్రిగా పనిచేశారన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన పీజేఆర్ దేనని, ఒంటి చేత్తో హైదరాబాద్, రాష్ట్ర రాజకీయాలను శాసించారన్నారు. అటువంటి మాస్ లీడర్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఉన్నంతకాలం గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ నివాళి కార్యక్రమానికి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, దమ్ము శ్రీనివాస్ యాదవ్ మసూద్ ఖాన్, అగనూరు బస్వం, అంబటి ప్రభాకర్, చంద్రశేఖర్, సత్తయ్య, అనిల్, యాదగిరి యాదవ్, శ్రీను నాయక్, సురేష్ గౌడ్, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే..

- పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు
- నిరుపేదలకే ప్రభుత్వ పథకాలు.

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

శ్రీరంగపురం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ కాలనీ నందు గ్రామపంచాయతీ కార్యదర్శి నందకిషోర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె. ఆశన్న గార్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సామాన్యునికి కచ్చితంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని, అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్క పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడుతుందని, కొంతమంది దళారుల మాటలు నమ్మి ప్రజల మోసపోవద్దని, గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇట్టి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించగలరని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం గంగాధర్ యాదవ్, మండల ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు బి రమేష్, తోట రవికుమార్ మరియు కాంగ్రెస్ యువ నాయకులు పసుల రాజా వర్ధన్, బోయ రాఘవేందర్, వెంకటేష్ బాబ్జి, అంబేద్కర్ కాలనీవాసులు జై ఈశ్వర్, బి శ్రీకాంత్, బి సంపత్, జె .రాముడు, ధర్మరాజు, చింతకుంట రాముడు, ఈ రాజేష్ పాల్గొన్నారు.





# రాజనీతిజ్ఞుడికి కన్నీటి నివాళి

**మొదటిపేజీ తరువాయి..**

తీసుకువచ్చారు.కాంగ్రెస్‌నేతలు రాహుల్,సోనియా, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. జో బైడెన్ సంతాపం ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.




## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ముక్తకంఠంతో వ్యతిరేకించిన కేయూ విద్యార్థి సంఘాలు

**మొదటిపేజీ తరువాయి..**

జ్ఞాన తెలంగాణ వరంగల్ డిసెంబర్ 29 EWS రిజర్వేషన్ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రమైన నష్టం జరుగుతుందని సమాజంలో వెనుకబడి ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఆర్థిక సామాజిక రాజకీయ రాజకీయ రంగాలలో తీవ్ర నష్టం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని వివిధ విద్యార్థి సంఘల నాయకులు అన్నారు.

ఈరోజు కాకతీయ యూనివర్సిటీ SDLCE లోనీ జాఫర్ నిజాం సెమినార్ హాల్లో జరిగిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు అన్యాయం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మంద భాస్కర్ , ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ బొట్ల మనోహర్, కాకతీయ యూనివర్సిటీ కురుస ప్రెసిడెంట్ హుస్సేన్ నాయక్, ఎస్ ఎస్ బి ఎం బి ఎం వ్యవస్థాపక అధ్యక్షులు కంటెస్టెంట్ ఎమ్మెల్సీ గాదపాక అనిల్ కుమార్,బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ యూనివర్సిటీస్ ఇన్చార్జ్ అరగంటి నాగరాజు, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, స్వేరోస్ పీపీఎల్ రాష్ట్ర కో కన్వీనర్ చాతర్ల సదానందం, పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ వంశీకృష్ణ , డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ మహారాజ్ , స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమ్మఒడి సుభద్ర శ్యామల ,కార్తీక్ ,వేణుగోపాల్ వివిధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన 9 జిల్లాలు రద్దు

- బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం..
- రాజస్థాన్‌లో బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

రాజస్థాన్‌లో బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని రాజస్థాన్ ప్రభుత్వం శనివారం అశోక్ గెహ్లాట్ పదవీకాలంలో ఏర్పాటైన తొమ్మిది జిల్లాలు, మూడు డివిజన్లను రద్దు చేసింది. రద్దు చేయబడిన డివిజన్లలో పాలి, సికార్, బన్స్వారా డివిజన్లు ఉన్నాయి. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన దూడు, కేక్రి, నీమ్‌కథానా, గంగాపూర్ సిటీ, జైపూర్ రూరల్, జోధ్‌పూర్ రూరల్, అనుప్‌గఢ్, సాంచోర్, షాపురా జిల్లాలను ప్రభుత్వం రద్దు చేసింది. రాష్ట్రంలో ఇప్పుడు 41 జిల్లాలు మరియు 7 డివిజన్లు ఉన్నాయి.శనివారం కేబినెట్ సమావేశంలో జిల్లాల రద్దు నిర్ణయం తీసుకున్నారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 17 జిల్లాలు ఏర్పాటు చేసింది. ఇందులో తొమ్మిది జిల్లాలను తాజాగా బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది. తాజా నిర్ణయంతో 41 జిల్లాలు, ఏడు డివిజన్లు మిగిలి ఉన్నాయి. కేబినెట్ నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రులు సుమిత్ గోదారా, జోగారామ్ పటేల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు డుడు, కేక్రి, షాపురా, నీమ్‌కథానా, గంగాపూర్ సిటీ, జైపూర్ రూరల్, జోధ్‌పూర్ రూరల్, అనుప్‌గఢ్, సంచోర్ జిల్లాలను రద్దు చేసినట్లు తెలిపారు. బలోత్రా, ఖైర్తాల్‌తిజారా, బీవార్, కోట్‌పుట్లీబహరోడ్, దిద్వానాకుచమన్, ఫలోడి, డీగ్, సల్లుబర్ జిల్లాలు యథాతథంగా ఉంటాయని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం చివరి దశలో 17 జిల్లాలు మరియు మూడు డివిజన్లను ఏర్పాటు చేసింది. ప్రజల సౌకర్యార్థం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పని చేసిందని, రాజకీయ పక్షపాతంతో భజన్ లాల్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని కాంగ్రెస్ తప్పుపట్టింది.

# నిరంతరం కృషికి ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు

- ఏడాది ప్రజాప్రభుత్వ పాలనలోనే సాధించిన అద్భుత విజయం
- సీఎం చొరవ, తన కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు
- నేడు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో
- లిఖించే రోజు:మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2017లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించినా.. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు వెనకబడ్డాయన్నారు. 2023 డిసెంబర్‌లో పదవి చేపట్టిన నాటి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు కోసం నిరంతరం కృషి చేశానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డితో కలిసి భూసేకరణపై అనేక సార్లు కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. ఓఆర్ఆర్ గేమ్ ఛేంజర్ అయితే, ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్ కాబోతున్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఆర్ఆర్ఆర్ కీలక భూమిక పోషించబోతుందని తెలిపారు. రేవంత్ రెడ్డితో కలిసి చేసిన కృషి ఫలించిందన్నారు. తెలంగాణలో గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయని ఆరోపించారు. అప్పుడే యుటిలిటీ ఛార్జీలు చెల్లిస్తామని లేఖ ఇచ్చుంటే ఈ పాటికి రీజినల్ రింగ్ రోడ్డు పట్టాలెక్కేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. తాను స్వయంగా ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేసి యుటిలిటీ ఛార్జీల చెల్లిస్తామని లేఖ రాశామన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని వివరిస్తే.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పెద్ద మనసు చేసుకొని యుటిలిటీ ఛార్జీలు కూడా కేంద్రమే చెల్లిస్తుందని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.

## మన్మోహన్ సింగ్‌ని బీజేపీ అవమానించింది.

**తెలంగాణ ముచ్చట్లు, ఢిల్లీ:**

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు, స్మారక స్థలంపై వివాదం నెలకొంది. మాజీ ప్రధానిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవమానించిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. స్మారక చిహ్నం నిర్మించడానికి కేటాయించిన స్థలంలో ఆయన అంత్యక్రియలు చేయాలన్న కాంగ్రెస్ ప్రతిపాదనని తిరస్కరించడం ద్వారా బీజేపీ మన్మోహన్ సింగ్‌ని అవమానించిందని రాహుల్ గాంధీ శనివారం అన్నారు.‘‘భారతదేశ గొప్ప కుమారుడు, సిక్కు సమాజానికి మొదటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ అంత్యక్రియల్ని నిగంబోధ్ ఘాట్‌లో ఈ రోజు నిర్వహించడం ద్వారా అవమానించింది’’ అని అంత్యక్రియలు పూర్తయిన కొన్ని గంటల తర్వాత రాహుల్ గాంధీ అన్నారు. మాజీ ప్రధాని అంత్యక్రియలను ప్రత్యేక స్మారక స్థలంలో నిర్వహించాలని కాంగ్రెస్ శుక్రవారం కేంద్రాన్ని కోరింది. అయితే, ప్రభుత్వ శ్మశానవాటిక అయిన నిగంబోధ్ ఘాట్‌లో మృతదేహాన్ని దహనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది పెద్ద వివాదానికి కారణమైంది. ఢిల్లీలో మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించబడుతుందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయాన్ని ఆయన కుటుంబానికి తెలియజేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో హక్కులకై
# ఐక్యంగా ఉద్యమిద్దాం

- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం.
- వరంగల్ డిక్లరేషన్ ను అమలు చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్**

**తెలంగాణ ముచ్చట్లు, , వరంగల్**

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో మన మంత హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని,బావి భారత రాజ్యాంగాన్ని రక్షించు కునే బాధ్యత మనపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ను పకడ్బందీగా అమలు చేసి,భూమిలేని ఉపాధి హామీ,రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయాల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధి విధానాలను వెంటనే రూపొందించి అమలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్,ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు హసన్‌పర్తి మండల కేంద్రములో నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ హక్కుల విలువల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా డిబిఎఫ్ మండల సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రౌతు రమేష్ కమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హామీ ఇచ్చారని,మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తు లను స్వీకరించారని,రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారు.ఇటివల డిప్యూటీ CM,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 (నేటి) నుండి అమలు చేస్తామని వేర్వేరు గా ప్రకటించారు. ఈ ఫధకం అమలు కు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు.కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి,ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది ప్రచారం జరుగుతుంది.కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యం లో ని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు NMMS,అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదు.చేసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదు.కనీస వేతనం చెల్లించకపొవడంతో ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితి కి నెట్టబడ్డారు.వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదు. కేంద్ర ప్రభుత్వ Mgnregs వెబ్ సైట్ ప్రకారమే 202324 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,202425 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380(26122024నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారు.కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహయం అందజెస్తే లక్షలాది మంది కూలీలు నష్టపోతారు.

ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను మీ ముందు వుంచుతున్నామన్నారు.

**డిబిఎఫ్ ప్రతిపాదనలు**

**1). భూమిలేని మరియు ఒక ఎకరం లోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలి.**

**2). ఉపాధి హామీ పథకం లో వంద రోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులో పెర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చెయాలి.**

**3) విడతలో వారిగా కాకుండా ఒకేసారి 12 వేలు చెల్లించాలి.**

**4) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లించాలని కొరుతున్నాం.**

**5) పట్టణ,మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికుల కు ఈ పథకాన్ని వర్తింప చేయాలి.**

**6) గ్రామిణ ఉపాధి హామీ కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలి.**

**7) ఒంటరి స్త్రీలకు,వికలాంగులకు ప్రధాన్యతనివ్వాలి.**

మండలంలోని గ్రామలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని యంపిడివో కార్యాలయం లోని యంపివో గారికి కూలీలతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత,బౌతు రాధ,సీనియర్ నాయకులు పసుల దాసు,దోమ కొమరయ్య,చుంచు సదానందం,గాజుల రాజు,చుంచు సుందర్, ప్రశాంత్,అనిత,రజిత,మేనక,వసంతవిజయ,రేణ,చిలకమ్మ,

సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.



# నిందలే తప్ప.. నిజాలు లేవు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్, ,**

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తనపై చేస్తున్నది ఉద్దేశపూర్వక, నిరాధారమైన నిందారోపణలే తప్ప నిజాలు ఎంత మాత్రం లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సర్కార్ మోపిన అబద్ధాలను తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై ఆయన కౌంటర్ దాఖలు దాఖలు చేశారు. ఆ కౌంటర్‌లో అనేక విషయాలను వెల్లడించారు.ఫార్ములా ఈ కార్ రేసు విషయంలో కాంగ్రెస్ సర్కార్ తనపై చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆ కౌంటర్‌లో కేటీఆర్ బదులిచ్చారు. ఫార్ములా ఈరేస్ సీజన్ 10 నిర్వహణను స్పాన్సర్ లేకపోవడం వల్లే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. ఈ మొత్తం వ్యవహారంలో కుట్ర లేదని.. అవినీతి అంతా కన్నా లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచడం కోసం తీసుకున్న నిర్ణయం మాత్రమే అని తెలిపారు. ఫార్ములా ఈరేస్ మరో సీజన్‌ను కూడా హైదరాబాద్‌లో నిర్వహించడానికి తీసుకున్న ఒక విధానపరమైన నిర్ణయం మాత్రమే పేర్కొన్నారు.

ఫార్ములా ఈరేస్‌కు సంబంధించి ప్రభుత్వం చేస్తున్న వాదన అర్థరహితమని కేటీఆర్ అన్నారు. ఎన్నికలున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్త నియమావళిని అతిక్రమించారని చేస్తున్న ప్రభుత్వ వాదనను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన జరిగితే ఎలక్షన్ కమిషన్ నోటీసులు ఇవ్వాలి. అది ఇప్పటి వరకు జరగలేదు. ఎలక్షన్ కమిషన్ తరుపున మీరు ఎందుకు వకాల్తా పుచ్చుకున్నారు? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈరేస్ వల్ల రాష్ట్రానికి రూ.700 కోట్ల ప్రయోజనం చేకూరిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొన్న విషయాన్ని ఆయన ఉదహరించారు. ఫార్ములా ఈరేస్ చేజారిపోకూడదని రూ.54 కోట్ల చెల్లింపులను గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన శాఖ జరిపిందన్నారు. చెల్లింపులు అక్రమం కాదని స్పష్టం చేశారు. అయితే, రూ.54 కోట్లు కాస్త 600 కోట్లు ఎట్లా అయ్యాయి? ఆ లెక్క ఇప్పటివరకు తమకు కనిపించలేదని అన్నారురు. అది పూర్తిగా నిరాధారమైన ఆరోపణ అని తేల్చిచెప్పారు. ఫార్ములా ఈరేస్‌లో మొత్తం రూ. 600 కోట్ల అవినీతి జరిగిందని ఊకదంపుడుగా, ఉద్దేశపూర్వకంగా ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 600 కోట్ల అవినీతి అని తన మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హెచ్ఎండీఏ అధికారాలకు లోబడే రూ. 54 కోట్లు చెల్లింపులు ఫార్ములా ఈ సంస్థకు బదిలీ జరిగిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చెప్పే రూ. 8 కోట్లు టాక్స్ రిటర్న్స్ మాత్రమే అని.. స్పాన్సర్ ఆ పన్నును భర్తీ చేస్తారని తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా జరిగిన చెల్లింపులు అన్నీ నిబంధనల ప్రకారమే జరిగాయని అన్నారు. 'రూ. 54 కోట్లు ఫార్ములా ఈ నిర్వహకులకు ఇచ్చినప్పుడు, ఒకవేళ మీరన్నట్టు అవినీతి జరిగితే మరి ఫార్ములా ఈ సంస్థ మీద కేసు ఎందుకు వేయలేదు? ఇప్పటివరకు నాకు రూపాయి కూడా ముట్టినట్టు మీరు చూపించలేకపోయారు. ఇవి కక్షపూరిత ఆరోపణలే కానీ నేరం జరిగిందని చెప్పే రుజువులు కాదు. ఫార్ములా ఈ వల్ల ఒకవేళ నష్టం జరిగితే అది కేవలం రేవంత్‌రెడ్డి అర్థరహిత నిర్ణయాలు, ఆలోచన లేని పనుల వల్ల మాత్రమే జరిగింది' అని కేటీఆర్ దాఖలు చేసిన కౌంటర్‌లో స్పష్టం చేశారు.

# ఎన్నికల కోడ్ అమలులోఉన్నప్పుడు అనుమతి తప్పనిసరి

- కేటీఆర్ కి ఈడీ నోటీసులపై స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. ఎన్నికల కమిషన్ అనుమతి తప్పనిసరి..
- ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారు
- ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.
- ఎంపీ రఘునందన్ రావు



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్, ,**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించారని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్ముని దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోడీ, బోడి అని నోరు పారేసుకునేటప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# వేగంతో వస్తున్న రైలు ట్రాక్ మధ్యలో పడుకున్న వ్యక్తి

**తెలంగాణ ముచ్చట్లు :నేషనల్**

కేరళలోని కన్నూర్ జిల్లాలో ఓ షాకింగ్ ఘటన బయటకు వచ్చింది. వేగంగా వస్తున్న రైలు నుంచి తనను తాను రక్షించుకోవడానికి ఓ వ్యక్తి పట్టాల మధ్యలో పడుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇందులో ఓ వ్యక్తి కన్నూర్ సమీపంలోని ట్రాక్ మధ్యలో పడుకోవడం.. రైలు అతనిపై నుంచి వెళ్ళడం చూడవచ్చు. ఈ ఘటన సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కన్నూర్ చిరక్కల్ రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది.రైల్వే పోలీసులు ఆ వ్యక్తిని పవిత్రన్‌గా గుర్తించారు. ఆయన వయసు 56 ఏళ్లు. పవిత్రన్ వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు రైల్వే పోలీసు అధికారి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళూరుతిరువనంతపురం రైలు వేగంగా వస్తోంది. పవిత్రన్ ఫోన్‌లో మాట్లాడుతూ.. ట్రాక్ నడుచుకుంటూ వెళ్తున్నాడు. రైలు రాకను గమనించలేక పోయాడు. రైలు దగ్గరకు రాగానే చూసి భయాందోళనకు గురయ్యాడు. పారిపోయే సమయం లేదు. దీంతో ట్రాక్ మధ్యలో పడుకున్నాడు. రైలు వెళ్లియాక సాఫీగా లేచి వెళ్లిపోయాడు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు గుర్తించారు. ఓ అధికారి మాట్లాడుతూ.. "వీడియో చూసిన తర్వాత మేము కూడా ఆశ్చర్యపోయాం. వ్యక్తి ఆకారం చిన్నగా ఉంది కాబట్టి సురక్షితంగా బయటపడ్డాడు. ఈ వీడియోను చూసిన చాలా మంది ట్రాక్‌పై ఓ తాగుబోతు పడి ఉన్నాడని పుకార్లు వ్యాపించాయి. కానీ.. నేను తాగలేదని పవిత్రన్ స్పష్టం చేశాడు. తాను ప్రాణాన్ని కాపాడుకోవడానికి ట్రాక్ మధ్యలో పడుకున్నట్లు తెలిపాడు." అని తెలిపారు.

# మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి..



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్, ,**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు.

హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

# హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలి



**తెలంగాణ ముచ్చట్లు , సిద్దిపేట:**

యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెటర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసన సభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు.

రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పాలని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు.

తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# టీటీడీ ఈవో కీలక ప్రకటన

**తెలంగాణ ముచ్చట్లు , బ్యూరో**

తెలంగాణ సిఫారసు లేఖలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. టీటీడీ ఈవో కీలక ప్రకటన TTD | తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నాయకుల విజ్ఞప్తి మేరకు వారానికి రెండు సార్లు సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నాయకుల విజ్ఞప్తి మేరకు వారానికి రెండు సార్లు సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ పుకార్లు మాత్రమేనని టీటీడీ ఈవో శ్యామల రావు క్లారిటీ ఇచ్చారు.తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలతో శ్రీవారి దర్శనానికి టీటీడీ అనుమతించిందనే వార్తలను ఈవో శ్యామల రావు ఖండించారు. ఈ అంశంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడంపై కొద్దిరోజులుగా చర్చ జరుగుతోంది. తెలంగాణలోని యాదగిరిగుట్ట, ఇతరత్రా దేవస్థానాల్లో ఏపీ ప్రజాప్రతినిధులకు విశిష్ట గౌరవం దక్కుతుందని.. కానీ ఏపీలో మాత్రం తమకు అటువంటి గౌరవం దక్కడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ తీరును బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం తప్పుబట్టారు.ఇలా తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న వ్యతిరేకత దృష్ట్యా ఇక్కడి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలను అనుమతించడంపై టీటీడీ పునఃపరిశీలించనుందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుందని ఒక వార్త వైరల్‌గా మారింది. దీంతో స్పందించిన టీటీడీ ఈవో శ్యామలరావు .. అదంటా వట్టి పుకార్లేనని క్లారిటీ ఇచ్చారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# ఎమ్మెల్యే నాగరాజు

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

వికలాంగుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పరిశీలించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధి లోని పైడిపల్లి గ్రామ శివారు లో వికలాంగుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అన్యాక్రాంతం అవుతున్నాయని వికలాంగులు వినతి పత్రం అందించగా సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి ఇళ్లను పరిశీలించి అంతర్గతంగా ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మొదటిగా డబుల్ బెడ్ రూమ్స్ వికలాంగులకు ఇచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించి వికలాంగుల కోసం నిర్మించిన ఇళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన అన్ని పనులు పూర్తి చేయించి అందించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.





# మెదక్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

- ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28:**
**తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి , బద్రీనాథ్, ఈ.ఈ పి ఆర్ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇందుకుగాను 2021 22, 2022 23 సంవత్సరముగాను 5 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందని ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు ఇప్పటివరకు 55 పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నవని వివరించారు. పెండింగ్ పనులను వేగం పెంచాలని, వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనులనువచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేసే దిశగా లక్ష్యాలకనుగుణంగా పనిచేయాలి అన్నారు. .202324 సంవత్సరమునకు 03 కోట్లు మంజూరైనవని ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన సిద్ధం చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరైనవని
మెదక్ పట్టణంలో గాని, కుల్చారం మండలంలో నవగ్రహ వనం నక్షత్రవనం కార్యక్రమం అమలు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహ వనం అనగా 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు గాను చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరా ఆలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా పట్టిక బెల్లం పట్టివేత

- ఎక్స్చేంజ్ టాస్క్ ఫోర్స్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,**
**తెలంగాణ ముచ్చట్లు :**

అశ్వాపురం మండలం పిచ్చుకల తండా గ్రామానికి చెందిన బదావత్ కోటేశ్వర రావు, కొత్తగూడెం పెద్ద బజారుకు చెందిన సంజయ్ లడ్డ ఇద్దరు కలిసి నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం, పటికలు తమ దగ్గర ఉన్న ట్రక్ లో కొత్తగూడెం నుంచి తీసుకు వచ్చి పిచ్చుకల తండ గ్రామ శివారు న అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నారాన్న కచ్చితమైన సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మరియు మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది దాడులు నిర్వహించి 108 కేజీల బెల్లం, 05కేజీల పటిక, 02 లీటర్ల నాటుసారా, అశోక్ లేలాండ్ ట్రక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పర్చుకొని, 100 లీటర్ల బెల్లం పానకం సంఘటన స్థలంలో ధ్వంసం చేసినట్లు, వారివురి మీద కేసు నమోదు చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజి రెడ్డి తెలిపారు.



# ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఘనముగా నిర్వహించారు.విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు.శనివారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఎల్.మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముఖ్య అతిధి మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడి విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ భారత దేశంలో అతి పెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందని దేశంలో ఉన్నటువంటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వం విద్యా సమస్యలను పరిష్కరించాలని లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్,కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలు పరిమళ, సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, యూనివర్సిటీ లా కాలేజీ అధ్యక్షుడు అరుణ్ కుమార్,ఎస్ఎఫ్ నాయకులు మల్లేష్,రాహుల్, సందీప్ రాజ్ కుమార్,లయ,అనూష,ప్రవళిక, రవళి,రమ్య తదితరులు పాల్గొన్నారు.



# కె.కొండాపురం గ్రామం నుండి 20 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరిక

**తెలంగాణ ముచ్చట్లు (నూగురు)**
**వెంకటాపురం ములుగు జిల్లా**

కే కొండపురం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో చేరారు
శనివారం నాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కొరకు అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ పేద ప్రజానీకానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు రాష్ట్రీయ రహదారి అత్యంత దారుణంగా ఉందని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రజల అనేక అవస్థలు పడుతున్నారని అనేక శ్వాసకోశ వ్యాధులకు గురికావాల్సి వస్తుందని రోడ్డు నిర్మాణానికి కొరకు దశల వారి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు కే కొండాపురం గ్రామస్తులకు గత కొద్ది సంవత్సరాలుగా నాయక పోడు (ST) సర్టిఫికెట్లు పొంది ఉన్నారని కొద్ది రోజులుగా వీరంతా ఎస్టీలు కాదని ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు తాసిల్దార్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు సర్టిఫికెట్ పొందే వరకు పోరాట నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల కమిటీ నాయకులు కట్ల నరసింహాచారి చిట్టెం ఆది నారాయణ పరిశీల రాంబాబు కాపుల వెంకటేశ్వర్లు గ్రామస్తులు బాణారి సమ్మయ్య గణేషు శ్రీనివాసరావు సురేష్ రాణి ప్రభావతి నగేష్ తదితరులు పాల్గొన్నారు



# ఐలు వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,**
**తెలంగాణ ముచ్చట్లు :**

2025 సంవత్సరం న్యాయవాదుల క్యాలెండర్ ను ఏజెంట్ టు గవర్నమెంట్ అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం నాడు కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా న్యాయవాదుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన ఆరు పేజీల వాల్ క్యాలెండర్ ను పాటిల్ ప్రశంసిస్తూ హై కోర్టు ప్రకటించిన పని దినాలు, సెలవులతో పాటు భారతీయ క్యాలెండర్ ను మిళితం చేసి ప్రచురించడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.ప్రసాద రావు, రమేష్ కుమార్ మక్కడ్, జిల్లా బాధ్యులు, జి.కె. అన్నపూర్ణ, పాయం రవి వర్మ, అరికాల రవి కుమార్, బండారు అరుణ్ చంద్, దూదిపాల రవి కుమార్, నంబూరు రామ కృష్ణ, శ్రీరాముల రవి, సీనియర్, జ్యూనియర్, మహిళ న్యాయవాదులు ఆర్. వెంకట రత్నం, ఎం.వి. రమన్ రావు, వై. బాబు రావు, ఆర్. విజయ్ కుమార్, ఎస్. రమణా రెడ్డి, జె. పద్మనాభ రావు, నల్లమల ప్రతిభ, కె.శ్రీధర్, డి.రాజేందర్, పి. రాజశేఖర్, కె. నాగేశ్వర్ రావు, ఎం.ఎస్.ఆర్. రవి చంద్ర, ఏ.పార్వతి, జియా ఉల్ హసన్, పడిసిరి శ్రీనివాస్, శరత్, పి. బాల కృష్ణ, ఎం.రవితేజ, పి.విఠల్, ఎల్. రవి కుమార్, ఎస్.కె.అంకుష్ పాషా, ఎన్. ఉమ, కందర్ప వాణి రంగారావు, వై.మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పాపన్నపేట, తెలంగాణ ముచ్చట్లు:**

పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది మంజీరా నదిలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు చనిపోయిన వ్యక్తికి సుమారు 40నుండి 50 ఏళ్ల వయసు గల వారీగా గుర్తించారు ఎవరికైనా మృతుడి సమాచారం తెలిస్తే సమాచారం అందజేయాలని పోలీసులు సూచించారు




# సిఎంఆర్ బియ్యం తరలింపు వేగం పెంచాలని

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.**
**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28:**
**తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో సిఎంఆర్ బియ్యం డెలివేరి పురోగతి పై జిల్లాలని రైస్ మిల్లర్స్ తో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 202324 బియ్యం డెలివేరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100 పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 202324 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది అని తెలిపారు. ఇందులో ఈ రోజు నాటికి 99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58 టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42, టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం 25జనవరి, 2025 నాటికి 100 టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా మేనేజర్, పౌర సరఫరాల హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ , జిల్లా రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.





# దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రజా పాలన దరఖాస్తుతో ఇందిరమ్మ ఇడ్లలు
- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి విపి గౌతమ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,**
**తెలంగాణ ముచ్చట్లు :**

ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని దగా చేసే మధ్య దళారులను నమ్మకుండా ప్రజలు నేరుగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ అన్నారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం దుమ్ముగూడెం మండలంలోని డి. కొత్తగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు చేసుకున్న గ్రామస్తులతో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే గ్రామస్తులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు సర్వేకు వచ్చే అధికారులకు అందించి ఏమైనా సందేహాలు ఉంటే అడిగి తెలుసుకుని తప్పులు లేకుండా దరఖాస్తులు అందించాలని అన్నారు. సంబంధిత సర్వే అధికారులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వారికి అప్పగించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు వారి దరఖాస్తు ద్వారా వారి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతులు పూర్తిస్థాయిలో తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేసి డాక్యుమెంటేషన్ ప్రకారము యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించి ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలని, దరఖాస్తుదారులకు తప్పనిసరిగా డాక్యుమెంటేషన్ చేసిన వివరాలు వారికి తెలియజేయాలని ఆయన అన్నారు. సర్వే అధికారులు తప్పనిసరిగా అర్హులైన ప్రతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీఓ రామకృష్ణ, హౌసింగ్ పీడీ శంకర్, అరేయ్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 29 –12–2024

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ

# చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత

**టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం**




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాద వశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.



### రతన్ టాటాకు ఎంపీ నివాళి..

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో.. టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రావు, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే. శ్రీకాంత్, అడ్వైజర్ మాధవరావు పాల్గొన్నారు.



## పోడు భూముల సమస్యలపై

### ఎమ్మెల్యే పాయంకి వినతి పత్రం అందజేసిన

# ఆళ్లపల్లి మండల రైతులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సి టైప్ గెస్ట్ హౌస్ నందు పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆళ్లపల్లి మండలంలో పోడు భూమి సమస్యను మరియు త్రీ ఫేస్ కరెంటు అదేవిధంగా మండలంలోని పలు సమస్యలకు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేసిన ఆళ్లపల్లి మండల రైతులు ఈ యొక్క కార్యక్రమానికి ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## విచారణ పేరుతో కార్మికులను

# వేధింపులకు గురిచేయవద్దు

- కామ్రేడ్ రియాజ్ అహ్మద్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

19వ తారీఖు నాడు మణుగూరు ఓసిపి 2 గనిలో జరిగిన ప్రమాదము నకు సంబంధించి విచారణ పేరుతో అధికారులు డోజర్ ఆపరేటర్ ను వేధించడం వెంటనే మానుకోవాలని హెచ్ ఎం ఎస్ రియాజ్ అహ్మద్ మరియు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత డిమాండ్ చేస్తున్నాం. ప్రమాద ఘటనలో మరణించిన మూల్ చంద్ అనే ఈపీ ఆపరేటర్ మరణానికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతుంది. అధికారులు ఎస్.ఓ.పి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) పాటించకపోవడం వల్లనే ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదము జరిగిన సమయంలో అక్కడ మైనింగ్ సర్దారు లేదా సూపర్వైజర్ ను నియమించాల్సి ఉన్నప్పటికీ అక్కడ ఎవరూ లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు స్పష్టమవుతుంది. ప్రమాదము జరగకముందు సంబంధం లేని అధికారి అయినటువంటి సర్వే యర్ మూల్ చందు అనే ఆపరేటర్ ను ఇతర చోటికి పంపడం వల్ల ప్రమాదానికి గురి అయి మరణించడం జరిగింది. ఈ అధికారి తప్పించుకోవడం కోసం అక్కడే పనిచేస్తున్న మరో ఆపరేటర్ను ప్రమాదానికి బాధ్యుడిని చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రమాదానికి సంబంధం లేని డోజర్ ఆపరేటరును విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. దీన్ని హెచ్ఎంఎస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుంది .బాధిత కార్మికునికి అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ పేరుతో సంబంధంలేని డోజర్ఆపరేటర్ను వేధింపులకు గురి చేయవద్దని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ మణుగూరు మరియు శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పరాపు సారయ్య.రకీబ్. సంజీవ్ రామకృష్ణ షబ్బీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## జనవరి 6 లోపు మైనారిటీలు

# వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, సిక్కు, బౌద్ధులు, జైనులు పార్సికులు) నుండి వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1835 సంవత్సరాల లోపు ఇంటర్ ఆపైన చదివిన అర్హులైన మైనార్టీలు హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాలలో మూడు నెలల కాల పరిమితి గల వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించాలని, మైనారిటీల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేల లోపు ఉండాలని తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు కలెక్టరేట్ రెండవ అంతస్తు లోని ఎస్29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, ఖమ్మం కార్యాలయంలో జనవరి 6 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరచాలని, ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత

# సమయంలో పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ, అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం, డాక్యుమెంట్లు, సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని, అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని, లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని, ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్లను

# సందర్శించిన రవీంద్ర నాయక్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం డాక్టర్ బి.రవీంద్ర నాయక్ తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను చూసి, ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను, రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, ఈ ఔషధి ద్వారా ఇండెంట్ మరియు రోగులకు సరిపడా మందులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి, ల్యాబ్ ను పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి, బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు, అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదనంతరం మాతా శిశు సంక్షేమంలో ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని చెప్పారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం లో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్ధత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్ధత తో సేవలు అందించాలని, టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పి హెచ్ సి లో బయో మెడికల్ వేస్టేజ్, శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని, పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముక్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు, శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి, యూపీహెచ్ వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# వాణి ఐటిఐ లో ప్లేస్మెంట్ డ్రైవ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం సారధి నగర్ లో గల వాణి ఐటిఐ కళాశాల నందు విజన్ జియో ఇన్ఫర్మేటిక్స్ సీఈఓ వారు ధర్మో కేబుల్స్ కంపెనీలోకి అవసరమైన టెక్నీషియన్ (మిషన్ ఆపరేటర్) కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రతిభ చాటిన విద్యార్థినీ విద్యార్థులను ఫైనల్ రౌండ్ కి ఎంపిక చేయడం జరిగింది. హైదరాబాదులో జనవరి 3 నుంచి 5 మధ్యలో నిర్వహించే ఫైనల్ రౌండ్ లో సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు నియామక పత్రాలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో విజన్ జియో ఇన్ఫర్మేటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమన్ నారాయణ, దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి స్వాతి, టెక్నికల్ స్టాఫ్ లక్ష్మణ్, యుగేందర్, అస్మత్, సువర్చల మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## దరిపల్లి(డేర్) కళాశాలలో

# ఫైనాన్షియల్ అవేర్నెస్ ప్రోగ్రాం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల నందు చదువుతున్న ఫైనల్ ఇయర్ బీటెక్, పాలిటెక్నిక్ మరియు ఎంబీఏ విద్యార్థిని విద్యార్థులకు ఇన్వెస్టర్ అవేర్నెస్ ఇనిషియేటివ్స్ ప్రోగ్రాంను ఫైనాన్షియల్ అవేర్నెస్ లో భాగంగా సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) మరియు నోవైజ్ లర్నింగ్ అకాడమీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆర్థిక లక్ష్యాలు మరియు ఆర్థిక క్రమశిక్షణ అవసరం, ద్రవ్యోల్బణం ప్రభావం, వ్యక్తుల కోసం పెట్టుబడి ఎంపికలు (ఆస్తి తరగతి), ప్రతి అసెట్ క్లాస్‌లో ఉండే ప్రమాదాన్ని ఎలా తగ్గించాలి, పెట్టుబడి పెట్టేటప్పుడు చేయవలసినవి మరియు చేయకూడనివి, పన్ను ప్రణాళిక చేయు మరియు చేయకూడనివి వాటి గురించి క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు సెబి నిర్వాహకులు తెలియజేసినారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సేవింగ్ ప్లాన్, రికరింగ్ డిపాజిట్ మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీస్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో నోవైజ్ లర్నింగ్ అకాడమీ డైరెక్టర్ నమ్రత అరోరా, నోవైజ్ అసోసియేట్ స్వాతి ఎలవర్తి, దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మీ ప్రసన్న, కళ్యాణ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- బిఆర్ఎస్ యువ నాయకుడు పానుగంటి సురేష్ కుమార్

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి మండలం అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాసమోని చిన్న కురుమయ్య గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు పానుగంటి సురేష్ కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోరకు ఉద్యమించాలి

**నేలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు**

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. మండల 'కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయాలని గ్రామ స్థాయి నుంచి ఆందోళన లు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసందని అన్నారు. ప్రభుత్వం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తడిసిన ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం, అన్ని గ్రామాలకు క్యాలెండర్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు క్యాలెండర్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు శీలం వెంకటలక్ష్మి, పాకనాటి గోపిరెడ్డి, మరికంటి రేణుబాబు, గొలుసు రవి, మాదాసు ఆదాం, కమదన ప్రవీణ్, ఉస్సేన్, కనకప్రసాద్, నేరళ్ల నరసింహారావు, సోడెపొంగు ప్రశాంత్, శంకర్, సామేల్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలు తక్షణమే చెల్లించాలి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**మధిర తెలంగాణ ముచ్చట్లు**

ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు తక్షణమే ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల యూనియన్ తో కలిసి ఆయన నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య, విద్యుత్, నీటిసరఫరా పనులలో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేసే కార్మికులు పగలనకగా వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తో ఉద్యోగ భద్రత లభిస్తుందనే ఆశతో చాలిచాలని జీతంతో కుటుంబాన్ని నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసరాలు ధరలు పెరిగాయని ఇచ్చే రూ.8500 మల్టీపర్పస్ వర్కర్లకు ఏటు సరిపోవడం లేదని, దీనికి తోడు రెగ్యులర్ జీతం రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత టీఆర్ఎస్ పాలనలో జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో మల్టీపర్పస్ వర్కర్ల బ్రతుకుల మారుతాయయని ఆశతో ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# పంచాయతీ అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్

**నేలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు**

పంచాయతీ అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ ను ప్రతీ పంచాయతీలలో సిద్ధం చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీవో. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ యం.యర్రయ్య పేర్కొన్నారు. శనివారం నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో జీపీడీపీ గ్రామ సభ ను నిర్వహించారు. సభలో గత బడ్జెట్ ..పనుల వివరాలను చదివి వినిపించారు. 202526 సంవత్సరం కు సంబంధించి తాత్కాలిక యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ పనులను సభ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పోర్టల్లో నమోదు చేయాలని స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. అదే విధంగా అత్యవసరమైన పనులను గుర్తించారు. బడ్జెట్ కు తగ్గట్టుగాఅంచనాలు తయారు చేయనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... వచ్చే ఏడాదికి సంబంధించిన బడ్జెట్ అంచనాల యాక్షన్ ప్లాన్ ను అన్ని పంచాయతీలలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సభలో మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొందయ్య, కాసాని నాగేశ్వరరావు, కడియాల నరేష్, వంగవీటి రవి, నకిరికంటి సూర్యానారాయణ, గ్రామ దీపికలు పార్వతీబాయి, ఉమా, అనిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

## పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0% వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద భారతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటారు

- వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి....

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని రామకృష్ణ మఠం హైదరాబాద్ శాఖ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ తెలియజేశారు.రామకృష్ణ వివేకానంద బావ ప్రచార పరిషత్ 6వభక్త సమ్మేళనము మొదటి రోజు కార్యక్రమం శనివారం స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి సభా వేదిక వద్దకు రెండువేల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన జరిగింది. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రథమ సమావేశంలో రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షులు స్వామి బోధమయానంద మహారాజ్ "ధీర విద్యార్థికి వివేకానందుని వీర ప్రబోధం" అంశంపై మాట్లాడుతూ వివేకానంద ని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మనసులో ఆధ్యాత్మిక వెలుగును నింపుకోవాలని సూచించారు. దృఢ సంకల్పం, పవిత్ర ఆశయం కలిగి ఉంటే సత్ఫలితాలు సాధించవచ్చుఅని సూచించారు.

**గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి....**

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ వివేకానంద ని స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గెలిపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. అపజయాలకు కృంగిపోకుండా ఒక లక్ష్యంతో పనిచేయడం వల్లనే తాను సత్తుపల్లి నియోజకవర్గానికి మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యే కాగలిగానని తెలిపారు. లక్ష్యంతో పని చేస్తే విజయ తీరాలను చేరవచ్చని స్ఫూర్తిదాయక ప్రసంగం ఇచ్చారు. మనసులో దైవత్వం నింపడమే అన్ని మతాల సారాంశం అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదే అనే విషయం విద్యార్థులు గమనించాలని పితావు పలికారు. మధ్యాహ్నం విద్యార్థులచే యువ సమ్మేళనం జరిగింది. శ్రీ రామకృష్ణ వివేకానంద భావజాలం జీవిత చరిత్రకు సంబంధించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా వారి జీవిత చరిత్రలకు సంబంధించి నిర్వహించిన ప్రతిభా పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సత్తుపల్లి డివిజన్లోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సహకారంతో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఏకాగ్రతకు సాధన అవసరం....**

విజయవాడ శాఖ రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామి శతక కంఠానంద మహారాజ్ "ఏకాగ్రత రహస్యం" అంశంపై మాట్లాడారు. జ్ఞాన సంపాదనకు ఏక మార్గం ఏకాగ్రతను కలిగి ఉండటమే అని వివరించారు. ధ్యానము ఏకాగ్రతను పెంచుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.



# బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా రంగారెడ్డి జిల్లా చెందానగర్ చెందిన పోతుల మల్లేష్ ను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన కోసం పోరాడాలని అందుకోసం సిడబ్ల్యూసి తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కర్ణాటక రాష్ట్ర బెలగావి సమావేశంలో సూచన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నదని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గత పాలక ప్రభుత్వాలనింటికి బిసి కులగణన చేయాలని రాష్టంలోని బిసి సంఘాలు కుల సంఘాలు ఆయా ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తూ వివిధ నిరసన కార్యక్రమాలు చేసిన పట్టించు కోలేదని మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో జనగనణలో బిసి కులగణన చేస్తామని చెప్పి కులగణన మొదలు పెట్టిందని అలాగే బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ లు కల్పిస్తామని కామారెడ్డి సభలో చెప్పడం జరిగిందని బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించాలని ముఖ్య మంత్రిని కోరుతున్నామని అన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షలు పోతుల మల్లేష్ కు నియామక పత్రం అందచేసి తమ కుల సంఘంలో బిసి కుల సంఘాలలో ఉన్న కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న పోతుల మల్లేష్ ను గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పోతుల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి తెలంగాణ అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంబీకార్ అశోక్ తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ ,తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్ తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య తెలంగాణ దొమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరె రాములు తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు దాసరి సంఘం అధ్యక్షులు కాజిపేట వెంకటరామ్ నర్సయ్య యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుబయ్యస్వామి,లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రాంమోహన్ చింత నాగరాజు ఏనుగుతల యాదగిరి ప్రతాపగిరి గోవర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.





# రైతులు పండించిన పంటపై మెళకువలు పాటించాలి

- ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర దక్కి, సాగు లాభసాటిగా వుంటుంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక వద్ద మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన రైతు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పంట పండించిన రైతన్నలు, కోతల సమయంలో కూడా తప్పనిసరిగా కొన్ని మెళకువలు పాటించాలని, లేనిచో తాలు అధికంగా వచ్చి, నిల్వలో అఫ్లోటాక్సిన్స్ వల్ల నాణ్యత దెబ్బతినే ప్రమాదం వుందని. ఈ సమస్యలను అధిగమించి, నాణ్యమైన దిగుబడులు, అధిక ధర పొందాలంటే కోతలు, అనంతరం కాయలు ఆరబెట్టే సమయంలో కూడా శాస్త్రీయ విధానాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంట కోత తరువాత ఎండలో ఆరబెట్టి నాన తాప రవాణా ప్రకారం కాల పరిమాణం రంగు ఆధారంగా గ్రేటింగ్ చేసుకొని వేరువేరుగా మార్కెట్లకు తీసుకెళ్లడం ద్వారా అధిక ధరలు పొందే అవకాశం ఉంటుందని, రైతులు వాడి క్రిమిసంహారక మందుల విషయంలో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించడం ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి ప్రమాణాలు గల మిరప వంటను పండించవచ్చుని, ఉద్యాన శాఖ అధికారులు ఈ ఉద్యాన పంటలు సాగు చేయు రైతులకు ఎప్పటికపుడు సూచనలు మరియు సలహాలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని లేదా యూట్యూబ్ల ద్వారా గాని నేరుగా రైతులు మొబైల్ కి పంపించాలని అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిరప పంట సాగు సీజన్ కంటి ముందు జూన్ జూలై మాసాలలో ఏర్పాటు చేయడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గించడంతోపాటు నాణ్యతమైన దిగుబడులు సాధించి అధిక మార్కెట్ ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్తలు నాగరాజు, వీరన్న పాల్గొని మిరప పంటలో పీడల నివారణ చేపట్టాల్సిన చర్యల పైకూలంకషంగా వివరించారు.అనంతరం క్షేత్రస్థాయిలో అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ మిర్చి పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ రమాదేవి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ అధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక




## 19 రోజులుగా సమ్మె చేస్తున్న
# ముఖ్యమంత్రి పట్టించుకోరా

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- సమగ్ర శిక్ష సమ్మెకు సంగిభావం తెలిపిన బోథ్ ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి..
హక్కుల కోసం చేస్తున్న పోరాటాలు న్యాయమైనవని మీ అందరికి న్యాయం జరిగేంతే వరకు మీ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత 19 రోజులుగా రోడ్లెక్కి సమ్మె నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష విద్యకుల పట్ల ముఖ్యమంత్రి కనీస స్పందన లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అధికారం కోసం రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చారని ఇప్పుడు ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని అన్నారు. నిరవధిక సమ్మెతో విద్యా వ్యవస్థ కొంటుపడుతున్న విద్యావంతుని ఏర్పాటు చేయకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదని తీవ్ర విమర్శలు చేశారు. గద్దెనెక్కడం కోసం అడ్డమైన హామీలను ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. సమ్మెకు తనవంతుగా 50వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు సాధించేంతవరకు టిఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు.





## జిల్లా వ్యాప్తంగా
# 25.70 లక్షల మొక్కల పెంపకం

- ఇప్పటి వరకు 54.33 లక్షల పని దినాలు పూర్తి.
- ఉపాధి పనులు గుర్తింపు ప్రక్రియ జరుగుతుంది.
- అడిషనల్ డీఆర్డీవో శిరీష

నేలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు

జిల్లాలోని నర్సరీలలో 25.70 లక్షల మొక్కల పెంపకం కోసం చర్యలు శర వేగంగా పూర్తి చేస్తున్నట్లు అడిషనల్ డీఆర్డీవో శిరిష పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం, మోటాపురం, చెన్నారం తదితర గ్రామాలలో శనివారం నర్సరీలను పరిశీలించారు. ఈజీఎస్ సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు... జిల్లాలోని 589 గ్రామపంచాయతీ నర్సరీల ద్వారా వచ్చే ఏడాది మొక్కల పెంపకం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా వరకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పాత వాటి స్థానంలో నూతనంగా కన్వర్షన్ కోసం 12.49 లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 62 లకల పని దినాలు లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 54.33 పని దినాలు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన పని దినాలను మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదిలో జిల్లాలో చేపట్టే పనులను గుర్తింపు కోసం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి సిద్ధం చేసినట్లు తెలిపారు. కూలీలకు పనుల కొరత లేకుండా తగిన పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, ఆయాపంచాయతీ ల ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.




## సుంకాల ఎఫెక్ట్
# అమెరికాతో కెనడా మంత్రులు భేటీ

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్

అమెరికా అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం కెనడా, మెక్సికో దేశాల ఎగుమతులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ఇటీవలే డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ట్రంప్‌తో ఇప్పటికే భేటీ అయ్యి మంతనాలు జరిపారు. ఈ క్రమంలో డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేనిపక్షంలో సుంకాలు పెంచుతానంటూ ట్రంప్ ఆయనను హెచ్చరించినట్లు తెలుస్తోంది.

**3'51వ రాష్ట్రంగా చేరాలని చురకలు'**

అంతేకాదు, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు ట్రంప్ చురకలు అంటించినట్లు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వాణిజ్య మంత్రిగా ఎంపిక చేసిన హోవార్డ్ లూట్నిక్‌తో కెనడా ఆర్థిక మంత్రి డొమినిక్ లేబ్లాంక్, విదేశాంగశాఖ మంత్రి మెలానీ జోలీ తాజాగా భేటీ అయ్యారు. పలు అంశాలపై చర్చించారు.

**'భవిష్యత్తులో మరిన్ని చర్చలు'**

ఇరుదేశాల మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయని ఈ భేటీ అనంతరం కెనడా మంత్రులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కాగా కెనడాతో యూఎస్ వాణిజ్య లోటుపై అమెరికన్లు స్థిరంగా ఉన్నారని ఓ అధికారి పేర్కొన్నారు. డిసెంబరు మొదట్లో ట్రంప్, ట్రూడో భేటీకి కొనసాగింపుగా ఈ చర్చలు జరిగినట్లు వెల్లడించారు.

**ట్రంప్ హెచ్చరికలు**

అమెరికాకెనడా సరిహద్దు వద్ద భద్రతను పెంచడానికి తాము తీసుకోబోయే చర్యల గురించి, 'ఫెంటనిల్' డ్రగ్ వల్ల అమెరికా, కెనడా ప్రజలకు కలిగే హానిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన భాగస్వామ్య చర్యలపై మాట్లాడినట్లు స్పష్టం చేశారు. కాగా ఈ డ్రగ్‌ను చైనా తమ దేశంలోకి డంప్ చేస్తుందనే కారణంతో ఆ దేశంపై 25 శాతం అదనపు టారిఫ్‌ను విధిస్తానని ట్రంప్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

**కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం**

గతేడాది కెనడా నుంచి అమెరికాకు దాదాపు 423 బిలియన్ డాలర్ల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ఈ ఉత్పత్తులపై 20 లక్షల మంది కెనడావాసుల ఉద్యోగాలు ఆధారపడి ఉన్నాయి. కెనడా వస్తు, సేవల ఎగుమతుల్లో 75 శాతం అమెరికాకే ఉంటాయి. ఈ క్రమంలో తాను అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. దీంతో ట్రూడో సర్కార్ అప్రమత్తమైంది. ఈ సుంకాలు పెంచితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడుతుందని ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

## హెచ్1బీ వీసా ఇష్యూ!
# ట్రంప్ వర్గంలో చీలికలు

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్



వచ్చే ఏడాది అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ వర్గంలో చీలికలు మొదలైయ్యాయి. హెచ్1బీ వీసా విస్తరణపై ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. అంతేకాదు నేతలు సామాజిక మాధ్యమాలు వేదికగా బహిరంగంగా ఘాటు విమర్శలు చేసుకుంటున్నారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే, ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. దీంతో పార్టీలోని నేతలు రెండు వర్గాలుగా విడిపోయినట్లు తెలుస్తోంది.

**ఇక్కడే సమస్య మొదలైంది!**

అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈలోగా పలు పదవులకు కొత్తవారిని నియమిస్తున్నారు. ఇప్పటి వరకు ఐదుగురు భారత అమెరికన్లను కీలక పదవులకు అప్పగించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంచుకోవడంతోనే సమస్య మొదలైంది. దీనికి ట్రంప్ వర్గంలోని కొందరు మద్దతుదారులు నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. నైపుణ్యం కలిగిన వలసదారుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను తొలగించాలని గతంలో శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

**మూర్ఖులను తొలగించాలి: మస్క్**

హెచ్1బీ వీసా విషయంలో ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు బాగా పెరుగుతున్నాయి. 'రిపబ్లికన్ పార్టీలోని ధిక్కరించే మూర్ఖులను తొలగించాలి' అని డిమాండ్ చేస్తూ ఎక్స్‌లో ఎలాన్ మస్క్ ఘాటు వ్యాఖ్యలు చేయడం గొడవలు తారస్థాయికి చేరినట్లు తెలుస్తోంది.వాస్తవానికి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపిన మస్క్ వాటిని వ్యతిరేకిస్తున్న వారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మనం అద్భుత విజయాలు సాధించాలంటే అందుకు తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన వారిని నియామించుకోవాల్సి ఉంటుందని మస్క్ చెప్పారు. అమెరికాలోని వందల కంపెనీలు అభివృద్ధి చెందటానికి హెచ్1బీ వీసాదారులే కారణమని ఎక్స్‌లో పోస్టు చేశారు. స్వేచ్ఛ, అవకాశాలకు అమెరికా నిలయమని ఎవరైనా సరే అమెరికాలో వచ్చి పనిచేసుకునే అవకాశం ఉందని మస్క్ వెల్లడించారు. అటు భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి సైతం వలసదారుల అంశానికి మద్దతిచ్చారు. అసలు సమస్య ఇమిగ్రేషన్ విధానాల్లో లేదని, అమెరికా సంస్కృతిలో పిల్లల పెంపకంలో లోపమే కారణమంటూ ఎక్స్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. అమెరికన్ యువతలో సహజంగానే నైపుణ్యం ఉందని, అయితే దానిని పెంపొందించడంలో వ్యవస్థాగతంగా విఫలమైందని ఆరోపించారు.

**మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్-మగా**

భారత్ వంటి దేశాల నుంచి నిపుణులైన వారిని నియమించుకోవడాన్ని పూర్తిగా ఆపేయాలంటూ మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్‌మగాకు మద్దతిస్తున్న నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు అమెరికా ఫస్ట్ లక్ష్యాన్ని పక్కదారి పట్టిస్తాయని వారు వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ విధానాల వల్లే అమెరికన్లకు అవకాశాల్లేకుండా పోతున్నాయని ఆరోపిస్తున్నారు. ట్రంప్‌నకు అత్యంత నమ్మకమైన మద్దతుదారులైన లూమర్, ఆన్ కౌల్టర్, మాజీ కాంగ్రెస్ సభ్యుడు మాట్ గేట్జ్ వంటి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

మస్క్, రామస్వామి అమెరికన్ కార్మికులను అణగదొక్కారని ఆరోపించారు. రిపబ్లికన్ పార్టీలోని కీలక నేత నిక్కీ హేలీ సైతం వివేక్ రామస్వామి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అమెరికన్లకే మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, అమెరికా సంస్కృతిలో ఎటువంటి లోపం లేదని అన్నారు.



## పాకిస్థాన్ స్థావరాలే లక్ష్యంగా
# అఫ్గానిస్థాన్ ప్రతీకార దాడి

తెలంగాణ ముచ్చట్లు, సెంట్రల్ డెస్క్

పాకిస్థాన్‌పై అఫ్గానిస్థాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపింది. ఈ విషయాన్ని స్వయంగా అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. "పాకిస్థాన్‌పై అఫ్గాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం" అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయాతుల్లా క్వార్జామి ఎక్స్ వేదికగా వెల్లడించారు. కానీ పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు? ఈ దాడిలో ఎంత మంది మరణించారనే అంశాలను ఆయన ప్రస్తావించలేదు. అయితే తాలిబన్లకు మద్దతిస్తున్న ఓ మీడియా సంస్థ మాత్రం, ఈ దాడుల్లో 19 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారని తన కథనంలో పేర్కొంది.

**పాక్ సైలెంట్!**


తాలిబన్ల దాడులపై ఇప్పటి వరకు పాక్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్, ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది.ఈ దాడుల్లో ఇప్పటి వరకు 51 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిన అఫ్గానిస్థాన్ తాజాగా దాడులకు దిగింది.

**పాక్ - ఉగ్రవాదం?**

మరోవైపు సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టడంలో అఫ్గానిస్థాన్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే తాము సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామన్న అభియోగాలను అఫ్గానిస్థాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. తమ గడ్డపై నుంచి ఎవరినీ మరో దేశంపై దాడులకు దిగనివ్వబోమని అఫ్గాన్ చెబుతోంది.

## అన్నా యూనివర్సిటీ
# అత్యాచారం కేసుపై సిట్

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్



అన్నాయూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసు విచారణకు మద్రాసు హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ అధికారులుగా మహిళా ఐపీఎస్‌లనే నియమిస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. ఐపీఎస్ అధికారిణిలు స్నేహప్రియ, ఆయ్మన్ జమాల్, బృంద నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది.

డిసెంబర్ 23న అన్నాయూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థినిపై ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. విద్యార్థినితో ఉన్న ఆమె స్నేహితుడ్ని తీవ్రంగా కొట్టి ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసులో పోలీసుల ఎఫ్ఐఆర్ లీకవడం వల్ల బాధితురాలి వ్యక్తిగత వివరాలు బయటకురావడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కేసును సుమోటాగా స్వీకరించింది మద్రాస్‌హైకోర్టు. అయితే, సాంకేతిక లోపం తలెత్తడం వల్లే ఎఫ్ఐఆర్ లీకై ఉండొచ్చని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు.

**రూ.25 లక్షల పరిహారం**


ఎఫ్ఐఆర్ లీకవడం వల్ల బాధితురాలికి జరిగిన నష్టానికి రూ.25 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. కేసు వివరాలు మీడియాకు వెల్లడించినందుకు చెన్నై పోలీసు కమిషనర్‌పై అవసరమైతే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బాధితురాలికి చదువుకున్నన్ని రోజులు ఉచిత విద్య, బోర్డింగ్, లాడ్జింగ్, కౌన్సెలింగ్ సౌకర్యాలను కల్పించాలని అన్నాయూనివర్సిటీని హై కోర్టు ఆదేశించింది. మహిళలు, పిల్లలపై లైంగిక నేరాల కేసుల్లో ఎఫ్ఐఆర్ లీకేజీ జరగకుండా చూసుకోవాలని తమిళనాడు డీజీపీని ఆదేశించింది.

**ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే!**

అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. "ఎలాంటి పక్షపాతం లేకుండా నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఆదేశించారు. అందుకు అనుగుణంగానే నిందితుడిని అరెస్ట్ చేసి చర్యలు తీసుకున్నాం. మహిళా విద్య, హక్కుల కోసం డీఎంకే పార్టీ నిరంతరం కృషి చేస్తూనే ఉంది" అన్నారు.

# రైతు సంఘాల నేతలపై సుప్రీం ఆగ్రహం

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్



రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా, ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే, అలా వైద్య సాయాన్ని అడ్డుకోరని పేర్కొంది. ఈ విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలు చేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కు వ్యతిరేకంగా వ్యాజ్యం దాఖలైంది. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్యసహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని, అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం కోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు పేర్కొంది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం లాంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్‌హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు.



## అజర్‌బైజన్ విమానం ప్రమాదం
# క్షమాపణలు చెప్పిన పుతిన్

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్

అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కూలిన ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆ దేశాధినేతకు క్షమాపణలు చెప్పారు. విమానం కూలడం ఓ విషాదకర ఘటన అని పుతిన్ పేర్కొన్నారు. అజర్ బైజన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తున్న విమానం కజఖ్‌స్థాన్ లోని ఆక్టావ్‌లో బుధవారం కూలిపోయింది. ఈ ఘటనలో 38 మంది మరణించారు. 29 మంది ప్రాణాలతో బయటపడ్డారు.

గ్రోజ్ని సమీపంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో తమ వాయు రక్షణ వ్యవస్థ కాల్పులు జరిపిందని తాజాగా ఓ ప్రకటనలో రష్యా తెలిపింది. అయితే ఈ దాడుల్లోనే విమానం కూలిపోయిందని పేర్కొలేదు. విమానం ఘటనకు సంబంధించి వైరల్ అయిన దృశ్యాలను చూసిన నెటిజన్లు అందులో కుట్రకోణం ఉందని ఆరోపించారు. బయటి నుంచి ఢీకొన్న ఓ ఆయుధం కారణంగా విమానం ప్రమాదానికి గురైందని అమెరికాకు చెందిన ఓ అధికారి, అజర్‌బైజన్‌కు చెందిన ఓ మంత్రి ఇప్పటికే వేర్వేరు ప్రకటనలు చేశారు

**అందుకే సారీ చెప్పారా?**

అంతకుముందు, రష్యా మిస్సైల్ తాకడం కారణంగానే విమానం కూలిందంటూ ఉక్రెయిన్‌తో పాటు అజర్‌బైజాన్ కూడా ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, అజర్‌బైజాన్ దేశాధినేత ఇల్హామ్ అలీయేవ్‌ను క్షమాపణలు కోరారు. ఉక్రెయిన్, అజర్‌బైజాన్ ఆరోపణల వేళ, రష్యా చేసిన ప్రకటనతో పాటు పుతిన్ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం 29 –12–2024



# గేమ్ చేంజిగ్ రోల్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' జనవరి 10న థియేటర్స్ లోకి రాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషనల్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. ఈ నెల ఆఖరున మూవీ ట్రైలర్ రిలీజ్ అవుతుందని టాక్ వినిపిస్తోంది. శంకర్ చాలా ప్రెస్టీజియస్ గా తీసుకొని ఈ సినిమా చేస్తున్నారు. కచ్చితంగా రామ్ చరణ్ కెరియర్ లోనే ఈ చిత్రం బెస్ట్ మూవీ అవుతుందని మేకర్స్ అంటున్నారుసినిమాలో స్టోరీని మలుపు తిప్పే క్యారెక్టర్ లో అంజలి కనిపిస్తుందని అనుకుంటున్నారు. చాలా కాలం తర్వాత అంజలి తెలుగులో చేస్తోన్న పెద్ద సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలలో ఆమె పాత్రలో ఏదో ప్రత్యేకత ఉంటేనే తప్ప అంజలి మూవీస్ సాధారణంగా ఒప్పుకోదు. శంకర్ కూడా తన సినిమాలలో హీరోయిన్స్ పాత్రలని చాలా బలంగా చూపిస్తాడు



# సికందర్ టీజర్

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ''సికందర్''. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మూవీ టీజర్ ను సల్మాన్ బర్త్ డే స్పెషల్ గా డిసెంబర్ 27వ తేదీన విడుదల చేయాలని అనుకున్నారు. కానీ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో వాయిదా వేసుకున్నారు. ఎట్టకేలకు శనివారం సాయంత్రం సోషల్ మీడియాలో రిలీజ్ చేసారు.హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ తో సల్మాన్ ఖాన్ ఫ్యాన్స్ ను ఆకట్టుకునేలా 'సికందర్' టీజర్ ను కట్ చేసారు. సల్మాన్ ఓ డెన్ లో నడుచుకుంటూ వస్తుండగా.. మారువేషాల్లో ఉన్న కొందరు రౌడీలు అతనిపై దాడి చేయడానికి ప్రయత్నిస్తారు. “సునా హై బహుత్ సారే లోగ్ మేరే పీచే పదే హై.. బాస్ మేరే ముద్నే కి దేర్ హై” అంటూ ఒక పవర్ ఫుల్ డైలాగ్ చెప్పి, వాళ్ళ చేతుల్లోని గన్ తీసుకొని ఫైట్ చేస్తాడు మన సల్లూ భాయ్. 1 నిమిషం 42 సెకన్ల నిడివిగల ఈ వీడియోలో సల్మాన్ పాత్రకు ఎలివేషన్ ఇచ్చే ఒక డైలాగ్, స్లో మోషన్ షాట్స్, యాక్షన్ సీన్ మాత్రమే చూపించారు.డార్క్ మోడ్ లో, డిఫెరెంట్ కలర్ గ్రేడింగ్ లో సెట్ చేయబడిన 'సికందర్' టీజర్ లో సంతోష్ నారాయణన్ బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా కొత్తగా ఉంది. 'యానిమల్' మాదిరిగా ఓ సాంగ్ ని బీజీఎమ్ గా వినిపించే ప్రయత్నం చేసారు. ఇది ఎఫెక్టివ్ గా అనిపిస్తుంది. సల్మాన్ ఖాన్ లుక్ బెటర్ గా ఉన్నప్పటికీ, బాడీ లాంగ్వేజ్ చూస్తే నీరసంగా కదులుతున్నట్లు అనిపిస్తుంది. గత చిత్రాల మాదిరిగా అతని స్వాగ్ ను సరిగ్గా ప్రెజెంట్ చేయలేదు. ఇందులో సికిందర్ గా సల్మాన్ పాత్ర ఎలా ఉండబోతుందనేది శాంపిల్ గా చూపించారు. సల్మాన్ ఖాన్ అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, నార్మల్ ఆడియన్స్ ను మాత్రం నిరాశకు గురి చేస్తోంది. సోషల్ మీడియాలో దీనిపై విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. టీజర్ అని చెప్పి మోసం చేసారని, ఇదొక కమర్షియల్ యాడ్ మాదిరిగా ఉందని.. ఫ్యాన్ మేడ్ టీజర్ లా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సినిమాలోని సీన్స్ తో టీజర్ కట్ చేయకుండా.. టీజర్ కోసమే సపరేట్ గా ఓ రూమ్ లో ఈ వీడియో షూట్ చేసినట్లు ఉందని ఓ నెటిజన్ కామెంట్ చేసాడు. బాలీవుడ్ సినిమాలు ఇలా ఉండబట్టే, 'పుష్ప 2' లాంటి డబ్బింగ్ మూవీ హిందీలో రికార్డ్స్ బ్రేక్ చేస్తోందని అంటున్నారు.ఏఆర్ మురగదాస్ చివరగా 2020లో 'దర్బార్' సినిమాని డైరెక్ట్ చేసారు. నాలుగేళ్ల గ్యాప్ తర్వాత వచ్చిన 'సికందర్' మూవీ టీజర్ ఆయన మార్క్ ను చూపించలేకపోయింది. అసలు ఎక్కడా కూడా ఇది మురగదాస్ సినిమాలా కనిపించడం లేదు. టీజర్ లో ఉన్న ఒక్క డైలాగ్ కూడా చాలా కాలంగా సల్మాన్ వెంటపడుతున్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉద్దేశించి పెట్టినట్లుగా ఉందని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. ఏదేమైనా రిలీజ్ కి ఇంకా టైం ఉంది కాబట్టి, హైప్ క్రియేట్ చేయడానికి మరేదైనా మంచి ప్రమోషనల్ కంటెంట్ తో రావాలని ఆశిస్తున్నారు.''సికందర్'' సినిమాని నాడియాద్వాలా అండ్ గ్రాండ్‌సన్స్ బ్యానర్‌పై సాజిద్ నదియాద్వాలా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 2025 ఈద్ కానుకగా థియేటర్లలో విడుదల కాబోతోంది. 'టైగర్ 3' తర్వాత సల్మాన్ ఖాన్ నుంచి రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# sports స్పోర్ట్స్ sports



# నితీశ్ వైల్డ్ ఫైర్ ఇన్నింగ్స్



మెల్‌బోర్న్ టెస్టులో తెలుగుతేజం సెంచరీ (105* పరుగులు)తో కదం తొక్కాడు. కష్టాల్లో ఉన్న టీమ్‌ఇండియాను అద్భుత పోరాటంతో మంచి స్థితిలోకి తీసుకొచ్చాడు. ఈ క్రమంలోనే 171 బంతుల్లో కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకం నమోదు చేశాడు. నితీశ్‌కు తొలి శతకమే ఆస్ట్రేలియా గడ్డపై కావడం విశేషం. ఇక నితీశ్ రెడ్డి శతకాన్ని స్టేడియంలో స్వయంగా వీక్షించిన అతడి తండ్రి భావోద్వేగానికి గురయ్యారు. కాగా, ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన నిశీశ్ అద్భుత పోరాట పటిమ కనబర్చాడు. వాషింగ్టన్ సుందర్ (50 పరుగులు)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు ఎక్కడా బెదరకుండా పరుగులు నమోదు చేశాడు. ఈ ఇద్దరూ కలిసి ఎనిమిదో వికెట్‌కు 285 బంతులు ఎదుర్కొని 127 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే నితీశ్ ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆసీస్ గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఇదివరకు అనిల్ కుంబ్లే (అడిలైడ్‌లో 87 పరుగులు) టాప్‌లో ఉండగా, తాజాగా నితీశ్ ఈ రికార్డ్ బ్రేక్ చేశాడు.

## ముందే ముగిసిన ఆట

నితీశ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాడ్‌లైటింగ్ కారణంగా ఆట నిలిచిపోయింది. అప్పటికి భారత్ స్కోరు 358/9. క్రీజ్‌లో నితీశ్ (105*),సిరాజ్ (2*) ఉన్నారు. ఇంకా భారత్ 116 పరుగులు వెనకబడి ఉంది. అయితే వర్షం మ్యాచ్‌కు అంతచరాయం కలిగించింది. దీంతో మైదనం సిబ్బంది పిచ్‌ను కవర్లతో కప్పేశారు. ఎంతకీ తగ్గకపోవడం వల్ల ఆటను నిలిపేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మూడో రోజు ఆట ముగిసింది. ఇక మూడో రోజు భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసింది. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులకు ఆలౌటైంది.

## పుష్ప స్టైల్లో సెలబ్రేషన్స్

**బోర్డర్- గావస్కర్ సిరీస్‌లో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి అదరగొడుతున్నాడు. ఈ క్రమంలో మెల్‌బోర్న్ టెస్టులో భారత్‌ను ఫాలో ఆన్ నుంచి గండం నుంచి గట్టెక్కించాడు. ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. కాగా, నితీశ్ కెరీర్‌లో ఇదే తొలి హాఫ్ సెంచరీ. దీంతో అతడు పుష్ప సినిమాలోని 'తగ్గేదేలే' మేనరిజంతో సంబరాలు చేసుకున్నాడు.**



## ఆసీస్‌లో 8వ స్థానంలో అత్యధిక పరుగులు బాదిన ఇండియన్స్

- **105*- నితీష్ రెడ్డి- మెల్‌బోర్న్- 2024**
- **87 -అనిల్ కుంబ్లే - అడిలైడ్- 2008**
- **81- రవీంద్ర జడేజా- సిడ్నీ- 2019**
- **67* - కిరణ్ మోర్ - మెల్‌బోర్న్- 1991**
- **67 - శార్దుల్ ఠాకూర్ - బ్రిస్బేన్- 2021**



# పంత్ నువ్వు ఓ స్టుపిడ్ అంటు గావస్కర్ ఫైర్

**టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషబ్ పంత్‌పై మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 37 బంతులు ఎదుర్కొన్న పంత్ 26 పరుగులు చేసి బోలాండ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. అయితే పంత్ క్రీజులో నిర్లక్ష్యంగా ఆడతూ అనవసరంగా వికెట్ సమర్పించాడని గావస్కర్ మండిపడ్డాడు. అయితే ఈ మ్యాచ్‌లో పంత్ రెండు సార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. 2 పరుగుల వద్ద క్యాచౌట్ నుంచి తప్పించుకున్న పంత్, తర్వాత జడేజాతో రన్ ఔట్ ప్రమాదం నుంచి కూడా బయటపడ్డాడు. ఇలా పంత్‌కు ఈ ఇన్నింగ్స్‌లో రెండు సార్లు లైఫ్ లభించింది. ఇక క్రీజులో సెట్ అయినట్లే కనిపించిన అతడు 55.4 వద్ద బొలాండ్ బౌలింగ్‌లో అనవసరంగా స్కూప్ షాట్ అడి థర్డ్ మ్యాచ్‌ను చిక్కాడు. దీంతో అనవసరంగా ఆసీస్‌కు వికెట్ ఇచ్చేశాడని కామెంటరీ బాక్స్‌లో కూర్చొన్న గావస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే పంత్ ఔటయ్యే సరికి భారత్ స్కోర్ 191 పరుగులు. అప్పటికి టీమ్‌ఇండియా ఫాలో ఆన్ నుంచి బయటపడాలంటే ఇంకా 84 రన్స్ కావాల్సి ఉంది. ఆ తర్వాత చెప్పకోదగ్గ బ్యాటర్లు లేకపోవడం వల్ల గావస్కర్ అతడిపై ఫైర్ అయ్యాడు.'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్! అక్కడ ఇద్దరు ఫీల్డర్లు ఉన్నారు. అయినా నువ్వు అదే షాట్ ఎంచుకున్నావు. అంతకుముందు కూడా ఇలాగే ఆడావు. కానీ అక్కడ అప్పుడు ఎవరూ లేరు. ఆ తర్వాత ఫీల్డింగ్ చూసుకోవాల్సింది. నువ్వు డీప్ థర్డ్ మేన్ వద్ద క్యాచ్ అయ్యావు. భారత్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నువ్వు ఆ షాట్ ఆడాల్సింది కాదు. పరిస్థితులను అర్థం చేసుకుని ఆడడం ముఖ్యం. ఇది నీ నేచురల్ గేమ్ అని చెప్పకు. ఐయామ్ సారీ, ఇది నీ నేచురల్ గేమ్ అస్సలు కాదు. నువ్వు ఎంచుకున్నది అత్యంత తెలివితక్కువ షాట్. అది నీ జట్టును మరింత దెబ్బతిసింది' అని గావస్కర్ అన్నాడు.**